నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | ఆగస్టు 08, 2024 | www.navatelangana.com

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ - బాలానగర్ / రాజాపూర్
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజాపూర్ మండలంలోని తిరుమ లాపూర్ గ్రామంలో మహబూబ్‌నగర్ కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు లేకపోలేదని, ఇంటి ముందల పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. పాత ఇండ్లను తొల గించాలని పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్ తదితరులు ఉన్నారు.

విరాళాల సేకరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ జిల్లా కమిటీలు సంయుక్తంగా బుధవారం కేరళ వయనాడులో జరిగిన వరద బాధితుల కోసం విరాళాలు సేకరించినట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు.కొండ చర్యలు విరిగి దాదాపు 470 మంది మరణించి, వందలా దిమంది ఆచూకీ దొరకపోవడం, వేలాదిమంది నిరాశ్రయులు కావడం, రెండు గ్రామాలు విధ్వంసమై నేలమట్టం అయ్యాయని తెలిపారు. నిరాశ్రయులు, క్షతగాత్రులకు మానవతా దృక్పథంతో సహాయం అందించాలని సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు సహాయనిధికి .మొత్తం రూ.5400లు సేకరించినట్లు తెలిపారు. ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మూడ మాజీ చైర్మన్ గంజి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రా ములు, వరదగాలన్న ,పడాల వెంకటయ్య, దామాయిపల్లి వెంకటయ్య, బాబు రెడ్డి ,బాలయ్య తదితరులు సహాయనిధి సేకరణలో పాల్గొన్నారు .

ఆశాజనకంగా..ఖరీఫ్ సాగు

- జిల్లాలో విస్తారంగా వర్షాలు వరికి తిప్పలు లేనట్లే
- మిర్చి సాగుకు సిద్ధమవుతున్న రైతన్న
- చెరువులకు వదలుతున్న కృష్ణ నీరు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్ర తినిధి
ఈ సారి ఖరీఫ్ సాగుకు అనుకూల వాతావరణం. ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ కురుస్తున్న వర్షాలతో కృష్ణ, తుంగభద్ర, భీమా నదులు పొంగి ప్రవహి స్తున్నాయి. లిఫ్టులను ప్రారంభించి నీటిని కాల్వల ద్వారా రిజర్వాయర్లు నింపుతున్నారు. మరికొన్ని రోజుల్లో చిన్న, పెద్ద చెరువులు నిండితే.. వరి సాగుకు మంచి అవకాశాలు ఉంటాయి. ఇక ముసురు వర్షాల వల్ల జిల్లాలో మిర్చి పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న రైతులు వరి నాట్లపై దృష్టి పెట్టారు. ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారిస్తే.. పంట దిగుబడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. గతేడాదితో పోల్చితే ఈ సారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంది. పంటలేవయినా... ప్రకృతి సహకరి స్తోందనే చెప్పావచ్చు. గతం కంటే ఈ సారి సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదైంది. దీంతో పత్తితో పాటు మొక్కజొన్న, కంది వంటి పంటలను రైతులు సాగు చేశారు. జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల అంతర పనులు పూర్తి చేసుకున్న పొలాల్లో ఇక అధిక దిగుబడి సాధించడంపై దృష్టి సారించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 126549 మంది రైతులు 5,62,299 ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేస్తారు. ఇక నారాయణపేట జిల్లాలో 138267 మంది రైతులు 464440 ఎకరాలు, గద్వాలలో 258901 మందిరైతులు 3,40,677 ఎకరాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 176,474 మంది రైతులు, 235250 ఎకరాలను సాగు చేస్తారు. పత్తి,వరి, మొక్కజొన్న పంటలను అధికంగా సాగుచేస్తారు. ఉమ్మడి జిల్లాలో ఈ సారి సాదారణ సాగుకంటే అధికంగానే పంటలను వేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే పత్తి పంటలను సాగు చేసిన రైతులు వరి, మిర్చి పంటలపై దృష్టి సారించనున్నారు. కృష్ణానది పరవళ్లతో పాలమూరులో వ్యవసాయ రంగం ఊపందుకునే అవకాశాలు ఉన్నాయి. జూరాల నుంచి ఇప్పటికే బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, రిజర్వాయర్లు నిండుకుండలా తలపిస్తున్నాయి. కల్వకుర్తి రిజర్వాయరు ద్వారా జొన్నల బొగడ, గుడిపల్లి, ఎల్లూరు రిజర్వాయర్ల నుంచి కాల్వలకు నీటిని వదలారు. దీంతో మిట్ట, తరి పంటలకు సాగు నీరందే అవకాశాలు ఉన్నాయి. దిగుబడి బారీ స్థాయిలో పెరిగి రైతులకు లాబాలు చేకూరుతాయని అధికారులు పేర్కొంటున్నారు.



జిల్లాలో ఆశాజనకంగా వర్షాలు..
జిల్లాలో వర్షాలు ఆశాజనకంగా కురుస్తున్నాయి. ముఖ్యంగా పత్తి పంట దిగుబడి ఈసారి అంచనాలకు మించి ఉంటుంది. ఇంకా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని ఆధునిక సాగుపై దృష్టి సారించాలి. అప్పుడే అధిక దిగుబడి వస్తోంది.
- వీ. వెంకటేష్, జేడీఏ మహబూబ్‌నగర్ జిల్లా.



ఆధునిక వ్యవసాయంపై సలహాలు ఇవ్వాలి..
వర్షాలు సంతృప్తికరంగా కురుస్తున్నందున వ్యవ సాయ అధికారులు రైతులకు ఆధునిక వ్యవసాయంపై సల హాలు, సూచనాలు ఇవ్వాలి. యంత్ర సమాగ్రి అంద జే యాలి. ఎర్ర , నల్లభూమి, చౌట, ఇసుక వంటి భూ ముల్లో ఏ పంటలు సాగు చేస్తే.. అధిక దిగుబడి వస్తోందో అవగా హన కల్పించాలి
- శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కాలేజీని .. రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెడుదాం

- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ. రాజేంద్రప్రసాద్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
తెలంగాణ రాష్ట్రంలో మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో రెండో స్థానంలో ఉన్న ఎన్టీఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలను అందరి సహకారంతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెడదామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ. రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నేను 1995 సంవత్సరంలో బాన్సువాడ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా చేరి పనిచేసిన ప్రతిచోట అక్కడున్న భౌతిక పరిస్థితుల అనుగుణంగా కళాశాల సిబ్బంది సహకారంతో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఇచ్చేందుకు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నిజాంబాద్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేసినప్పుడు అటానమస్ గుర్తింపు తీసుకువచ్చానని, పటాన్ చెరువులో చిన్న ఫామ్ హౌస్ లో ఉన్న డిగ్రీ కళాశాలను అక్కడున్న పరిశ్రమ అధిపతుల సహకారంతో, స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతో అది తక్కువ సమయంలోనే 550 అడ్మిషన్లు తీసుకువచ్చి కళాశాలకు ఎంతో గుర్తింపు తెచ్చినట్లు వెల్లడించారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన ఈ మహిళా అటానమస్ కళాశాల ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉందని, మంచి స్టాఫ్ ఉన్నారని లోకల్ వారి సహకారం తీసుకొని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్తానని పేర్కొన్నారు. 200627 మంది విద్యార్థులు ఉన్నారని ఒక్క మొదటి సంవత్సరంలోనే వెయ్యి మంది దాకా చేరుతున్నారని తెలిపారు. పీజీ కళాశాలలో మూడు కోర్సులు ఉన్నాయని , అందులో 180 మంది విద్యార్థినులు చదువుతున్నట్లు వారు వెల్లడించారు. ఇక్కడున్న బిల్డింగు ఈ అకామిడేషన్ కు సరిపోవడం లేదని త్వరలో ప్రజా ప్రజలను కలిసి కొత్త బిల్డింగ్ నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాల ప్రాంగణంలోని ఎస్సీ, బీసీ, స్టడీ సర్కిల్ తీసుకువచ్చి సివిల్ కోచింగ్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. లెక్చరర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం.. బారులు తీరిన రైతులు



నవ తెలంగాణ - బాలానగర్
రైతులు తీసుకున్న రెండు లక్షల రూపాయలు పంట రుణాలు ప్రభుత్వం మాఫీ చేయడంతో ఆయా బ్యాంకుల ముందు రైతులు బారులు తీరారు. బాలానగర్ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట పంట రుణాలు తీసుకున్న రైతులు బుధవారం బారులు తీరారు. బ్యాంకులో సరిపోని సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మేనేజర్ తెలిపారు. రైతులు ఒకేసారి బ్యాంకుకు రావడంతో రోజుకు 100 మంది టోకెన్ సిస్టం ఏర్పాటు చేసినట్లు సమాచారం. కనీసం బ్యాంకులో సిబ్బందిని పెంచాలని కోరారు. చిన్న రేవెల్లి. తిరుమలగిరి. పేద్దరే వెల్లి గ్రామాలకు చెందిన రైతులు అధికంగా ఉన్నారు.

సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ పనులు

- పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ



నవతెలంగాణ - రాజాపూర్
రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీలో చాలా రోజులుగా మురికి నీరు రోడ్డుపైనే నిలుస్తోంది. దీంతో స్థానికులు అనేక వ్యాధి కారిక క్రిములతో తీవ్ర ఇబ్బంది పడుతుండడంతో ఈ సమస్య పరిష్కారానికి గ్రామ పెద్దలు , దాతలు ఎవరూ కూడా ముందుకు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ తమ సొంతఖర్చులతో మురికి కుంటలో పేరుకు పోయిన నీటిని రోడ్డు పక్కన జేసీబీ సహాయంతో కాలువ చేసి కిందికి మళ్లించి రోడ్డును చదును చేశారు. తాగునీరు సమస్యపై రెండు,మూడు బోర్లను రిపేర్ చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం అనంతరం గ్రామ సమస్యలపై రెండు, మూడు నెలల్లోనే దాదాపుగా లక్ష రూపాయల పైచిలుకు ఖర్చు అయ్యాయన్నారు. ఎన్ని బిల్లులు పెట్టిన పైసలు రావడం లేదు, అప్పులు తెచ్చి గ్రామ పంచాయతీ పనులకు వాడుతున్నట్లు తెలిపారు. తెచ్చిన అప్పుకు ఇంట్రెస్ట్ కట్టలేక పెట్టిన బిల్లులు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్, కృష్ణయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలు కళకళ



నవతెలంగాణ - బాలానగర్
ఈ సంవత్సరం బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో చినుకులకే వర్షాకాలమైంది. నేటికీ చెరువులు కుంటలు నిండలేదు. వాగులు పారలేదు జూలై మొదటి వారంలో కురిసిన చినుకులతో ప్రారంభమైన వర్షాకాలం రైతులు సాగు చేసిన వర్షాధార పంటలు కళకళలాడుతున్నాయి. పత్తి. మొక్కజొన్న, జొన్న, కంది తదితర పంటలు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. బోరు బావుల కింద రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధం చేస్తున్నారు. బాలానగర్ ఉమ్మడి మండలంలో రెండు వాగులు ఉన్నా ఇప్పటివరకు ఒక్క చెక్ డ్యామ్ కూడా నిండలేదు. బాలానగర్‌లో ఐదు నోటిపై చెరువులు ఉన్నాయి 96 చిన్న తరహా కుంటలు ఉన్నాయి. చినుకులకే రైతులు సాగు చేసిన పంటలు కలకలలాడుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పర్మినెంట్ చేయరు..జీతాలు పెంచరు ..!

- ఏడేండ్లుగా తక్కువ జీతాలకు .. పనిచేస్తున్న కార్మికులు
- మల్టీపర్పస్ విధానంతో ఒత్తిడీ ,వేధింపులు
- నేడు సఫాయి బందు సమ్మె

కోడి కూత శబ్దంతో లేచి.. చీపూరు, పారా చేతబట్టి.. మురికితో నిండిన డ్రైనేజీలు తీయడం రోడ్లను శుభ్రం చేయడం వీరి పని. చెత్త బండి వచ్చిందమ్మా చెత్త బండి అంటూ అరుస్తూ అన్ని వార్డులు తిరుగుతూ చెత్తను సేకరి స్తారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అంటు వ్యాధులు ప్రజలకు రాకుండా పనిచేస్తూ ఆర్థికంగా చితికి పోతున్న కుటుంబాలు వీరివి. వీరు చేస్తున్న పనికి ప్రభు త్వ అధినేతలు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు తీసుకుంటున్నారు. మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చి హక్కులను భరించి చనిపోయిన కుటుంబాలను పట్టిం చుకునే నాధుడు లేని విధానంతో శ్రమ దోపిడీ చేస్తున్న పాలకులు. మరోసారి వీరి కోసం ప్రభు త్వానికి తెలిపేందుకు నేడు గ్రామాలలో సఫాయి బంద్ చేసి సమ్మెకు సిద్ధమయ్యారు.



ఏడు సంవత్సరాలుగా ఇదే పని చేస్తూ ప్రభుత్వానికి అనేక రూపాల్లో విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడం లేదని కార్మిక సంఘాల నాయకుల ఆరోపణలు.



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
మహబూబ్‌నగర్ జిల్లాలో 414 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 1400 మంది మల్టీపర్పస్ వర్కర్లుగా వీరితో పని చేయిం చుకుంటున్నారు. ఇద్దరు వ్యక్తులు చేసే పని ఒక్కరి చొప్పున పని చేయించుకుంటున్నారని , ఈ లెక్క ప్రకారం 2000 పైగా కార్మికులు ఉన్నారని సీఐటీయూ నాయకులు పేర్కొంటున్నారు. ఎలాంటి ఉద్యోగ కార్మిక హక్కుల భద్రత లేకుండా ఎన్నో ప్రమాదకర పనులు వీరితో చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇచ్చే జీతం రూ.8500 ఇస్తూ అవి కూడా రెగ్యులర్గా ఇవ్వడం లేదని నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని సంఘాల నాయకులు అభి ప్రాయం. మల్టీపర్పస్ విధానం ఏర్పడి

మల్టీ వర్కర్స్ పని..
గ్రామాలలో కోడి కూతతో వీరి పని మొదల వుతోంది. గ్రామాలలో మురికి కాల్వలను శుభ్రం చేయడం రోడ్లు మూర్చడం, ట్రాక్టర్ ద్వారా మొక్కలకు నీళ్లు పట్టడం ,అంటు వ్యాధులు రాకుండా అన్ని రకాల పనులు మీరే చేస్తారు. 500 జనాభా ఉంటే ఒక్కరూ, 1500 జనాభా ఉంటే ఇద్దరు లేక ముగ్గురు పనిచేస్తారు. కానీ కనీస వేతన చట్టం హక్కులు వీరికి వర్తించవు. పని వేళలు చనిపోయిన ప్రమాదాలకు గురైన కనీసం వీరిని పట్టించుకున్న దాఖలు లేవు. కలెక్టర్ మొదలుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి వరకు వీరి పనిని పర్యవేక్షించే వారే తప్పా బాగోగులు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. వేలమంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ తో గ్రామాలలో పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ పేరుతో తీసుకొచ్చిన విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయుటం వలన విద్యుత్ స్తంభాలెక్కిన కార్మికులు ట్రాక్టర్ నడిపిన కార్మికులు అనేకమంది చనిపోవడం ఘటనలు జిల్లాలో లేకపోలేదు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాల గురించి గ్రామ పంచాయతీ కార్మిక విస్మరించింది. రాష్ట్రంలో మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని, పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అనేక ఆందోళన లు, పోరాటాలు చివరకు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిం చినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కార్మికు లను నిర్బంధిస్తూ అరెస్టులు చేయడం జరిగిందని, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఏడు నెలల కాలంలో పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్‌ని అనేక మార్లు సమస్యల పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన కనీసం ఆలోచన కూడా చేయడం లేదని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇట్టి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రభు త్వ మొండి వైఖరికి నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక్కరోజు సమ్మె సపాయి బందు పేరుతో నిర్వహించాలని నిర్ణయించినట్లు సంఘాల నాయకులు వెల్లడించారు. ఇప్పటికే ఈ అంశంపై పంచాయతీరాజ్ కమిషనర్‌కు నాలుగవ తేదీన సమ్మెకు వెళతామని సమ్మె నోటీసు ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..



గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను పట్టించు కోవ లేదని, అనేక ఉద్యమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె నెక్కిస్తే ఈ ప్రభుత్వం కూడా పట్టించు కోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయి పడిన పెండింగ్ వేతనాలను మొత్తం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పర్మినెంట్ చేయాలి. కనీస వేతనాలు అమలు చేయాలి. జీవో నెంబర్ 51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్‌సీలో పంచాయతీ ఉద్యోగులను పరిగణలోకి తీసుకోవాలి. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలి. కారోబార్ , బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి అనియమించాలి. అందులో పనిచేస్తున్న ఇతర సిబ్బందిని వారి అర్హతలను బట్టి పరిగణలోకి తీసుకోవాలి. ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలి. ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికులకు రూ.10 లక్షలు చెల్లించాలి. పంచాయతీ ఉద్యోగ కార్మి కులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఈ నెల 8వ తేదీన జరిగే ఒక్కరోజు సమ్మె సపాయి బంద్ పేరుతో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లోని అత్యవసర సేవలైన మంచినీటి సరఫరా , విద్యుత్ తదితర నిర్వహ ణలను బహిష్కరించి జీ.పీ కార్మికులందరూ ఎక్కు వ సంఖ్యలో సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలి.
- నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ, జిల్లా ప్రధాన కార్యదర్శి.

చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- ఘనంగా జాతీయచేనేత దినోత్సవం
- వ్యాసరచన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్‌ల అందజేత



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
మార్కెట్ ట్రెండ్‌ననుసరించి చేనేత కార్మికులు వైవిధ్యమైన చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత చేనేత నడక నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చేనేత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని, చేనేత రంగ వస్త్రాలకు పట్ట ణాలలో ఇతర దేశాలలో మంచి ఆదరణ ఉంద న్నారు. రాష్ట్రంలో నారాయణ పేట,గద్వాల,పోచం పల్లి నుంచి ఉత్పత్తి చేసిన వస్త్రాలు ప్రసిద్ధి గాంచిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు అమలు చేస్తున్న పథకాలు సక్ర మంగా అమలు చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికులు జిల్లాలో దేవరకద్ర, అమీస్తాపూర్‌లలో బ్లాంకెట్ లు తయారీ చేస్తారని, వాటి మార్కె టింగ్‌కు రాష్ట్ర చేనేత శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా మన్నారు. ఈ సందర్భంగా 8 మంది సీనియర్ చేనేత కార్మికులను కలెక్టర్ శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి సర్టిఫికెట్‌లు,మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్. ఓ రవీందర్, చేనేత,జౌళి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.





ఆస్పత్రిలో మెరుగైన.. వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ - బాలానగర్
ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి సూచించారు. వర్షాకాలంలో సీజనల్ రోగాలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులందరికీ సరియైన వైద్య చికిత్స అందజేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ మండల కేంద్రంలో గల 30 పడకల ఆసుపత్రిని మహబూబ్‌నగర్ జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది రోగుల పట్ల అశ్రద్ధ చూపరాదని సూచించారు. వివిధ రోగాలతో బాధపడుతూ వస్తున్న ప్రతి రోగికి చికిత్స అందించే బాధ్యత మనదేనని అన్నారు. ఆర్ఎంపీ ఆసుపత్రులకు వెళ్లకుండా చూసే బాధ్యత కూడా మనదేనని అన్నారు. పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆస్పత్రిలో మందుల కొరత లేదని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | ఆగస్టు 8, 2024 | www.navatelangana.com

శాంతమ్మ మృతి పార్టీకి తీరని లోటు



వెంకటయ్యను పరామర్శిస్తున్న జబ్బార్

నవతెలంగాణ-పాన్‌గల్

మండలంలోని రేముద్దుల గ్రామ సీపీఐ(ఎం) నాయకుడు ఎం.వెంకటయ్య తల్లి శాంతమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ గ్రామానికి చేరుకొని శాంతమ్మ భౌతికఖాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతమ్మ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఆమె సీపీఎం పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమంలో పాల్గొని కొడుకు వెంకటయ్య పార్టీ నాయకుడిగా ఎదిగేందుకు ఎంతో కృషి చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం గ్రామ నాయకులు బాల్ రెడ్డి , నిరంజన్, వి.భాస్కర్, ఖాజా, కృష్ణయ్య, భగత్, జి.వెంకటయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

డీఐఈవోగా బాధ్యతలు స్వీకరించిన అంజయ్య



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా డీఐఈవోగా ఏ.అంజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గోపాల్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేసిన అంజయ్యను డీఐఈవోగా నియమిస్తూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఉత్తర్వుల జారీ చేశారు. ఇక్కడ పని చేసిన కే.రాధ జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అంజయ్యను కార్యాలయ సిబ్బంది అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్ట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ సమీర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పూర్తి సహకారం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం
- నేతన్నలకు ఘన సన్మానం



వనపర్తిలో చేనేత కార్మికులను సన్మానిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, అధికారులు

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేనేతరంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలు ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో నేసిన చేనేత చీరలను కలెక్టరేట్లో ప్రదర్శనకు ఉంచే విధంగా సూచిస్తామన్నారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. అలాగే ఉన్ని పారిశ్రామిక సంఘం వెల్టురుకు రూ. 20,04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డీఆర్‌డీఓ భీమయ్య చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేనేత సహకార సంఘం భవనంలో చేనేత సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహంకాళి చంద్రమోహన్, క్యామ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత మిత్ర, త్రిఫ్ట్ ఫండ్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని, అమరచింత యూనియన్ బ్యాంకులో చేనేత కార్మికులు తీసుకున్న క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని ఆయన కోరారు. రైతులకు రుణమాఫీ చేసినట్లుగానే చేనేత కార్మికుల కూడా రుణమాఫీ చేయాలని కోరారు.



అమరచింతలో చేనేత కార్మికులకు సన్మానం

నేతన్న లకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. మూడేళ్ల కిందట అమరచింతను చేనేత క్లస్టర్‌గా ఏర్పాటు చేసి మొదటి దఫాగా కార్మికులకు మగ్గాల పరికరాలు ఇచ్చారని వెంటనే కార్మికులకు రెండో విడతలో మగ్గాల పరికరాలు, పట్టు, నూలు ముడి సరుకులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు వగ్గు రామలింగం, కోశాధికారి పారుపల్లి ఉషన్న, డైరెక్టర్లు సంబారి సత్యం, తిరుమల సరోజనమ్మ, కార్మికులు పారిపల్లి శ్రీనివాసులు, ఒగ్గు రవి, రేవుల మురళి, తిరుమల వెంకటేష్, తెలుగు రమేష్, చిన్ని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యమే లక్ష్యం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- లోకల్ సర్వీస్ బస్సు ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి బస్సు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం పరిసర గ్రామాల ప్రయాణికుల సౌకర్యార్థం మర్రికుంట నుంచి గోపాల్పేట వరకు లోకల్ సర్వీస్ బస్సును బుధవారం ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల, సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల, ఉద్యోగులు, ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు అవసరమైన రూట్లలో మరిన్ని బస్సులు నడిపే ఆలోచన ఉన్నామన్నారు. బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే 10 కిలోమీటర్ల స్వయంగా డ్రైవింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, పీసీసీ డెలిగేట్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్యామ్, మ్యామ్ పిల్లలు లేకుండా చూడాలి

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో స్యామ్ మ్యామ్ పిల్లలు లేకుండా ఉండేందుకు పౌష్టికాహారంతో పాటు సరైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీడీపీవో, సూపర్‌వైజర్లు, ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తల విధులు, జిల్లాలో సెక్టార్ వారీగా స్యామ్ మ్యామ్ పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మకూరు సెక్టార్ స్యామ్ మ్యామ్ పిల్లల సంఖ్య ఎందుకు ఎక్కువ ఉన్నారని ప్రశ్నించారు. రక్తహీనత, ఎత్తుకు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం వంటి రుగ్మతలను పారద్రోలాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలు, పోషణ్ పక్వాడా వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడేలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. అంగన్వాడి సొంత భవనాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరుగు దడొడ్లు, పెయింటింగ్, మరమ్మతులు వంటివి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చేసిన వాటికి బిల్లులు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి బాయి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ మల్లయ్య, టిజిఈ ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్, డీఈలు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

నవతెలంగాణ -అమరచింత

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన అమరచింత ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ సింగ్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనురాధ, వైడూర్య పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాలు ఐక్యతతో పనిచేసే జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు కేసీఆర్ ప్రభుత్వం అనేక రాయితీలు , సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే నూతన కమిటీ సభ్యులను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నంది మల్ల అశోక్, మాణిక్యం, చంద్రశేఖర్ నాయక్, మహేశ్వరరెడ్డి, నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు సదుర్ల రమేష్, మణిగిల్ల సత్యం, కోకిల వెంకటేష్, సదుర్ల ఆంజనేయులు, సంపత్, సిమ్మా. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాలను దత్తత తీసుకోవడంపై హర్షం

నవతెలంగాణ-పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించడంపై వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. చిన్నప్పుడు నుంచి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతూ ఇంటర్ కూడా అక్కడే చదువుకున్న పాఠశాలను ఎమ్మెల్యే దత్తత తీసుకోవడంతో ఆయన పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల తరపున అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధి. లోని సుగూర్ గ్రామానికి చెందిన నేష చింతలయ్య అనారోగ్యం తో గతవారం మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక నాయ కులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పం దించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల సాయం ప్రకటించా రు. బుధవారం స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహ నాయుడు, నాయకులు రామ లక్ష్మణ్, సితార వెంకటేశ్వర్లు, కుమ్మరి శేఖర్, నేష రాజు, వడ్ల సుదర్శన్, గొల్ల రాఘవేందర్, చాకలి మధు, ఎరవటి రాజు, కమ్మరి నరేష్, గొల్ల సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



పెబ్బేర్‌లో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని బాలానగర్ కుమ్మరికుంటలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ గంబుజియా చేపలను వదిలారు. దోమల లార్వ ను ఆహారంగా తీసుకునే గంబుజియా చేపల్ని నిలువ మురుగు నీటిలో వదలాలని మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వార్డులలో డ్రైన్ లు శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గొపాల్‌పేట మండల కూడలి రోడ్డుపక్కన మొక్కలు నాటారు. అనంతరం రేవల్లి మండలం చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాలలో తాగు నీటి వైపులకు స్టీల్ నల్లాల పెట్టించాలని ఆదేశించారు. ప్రతి తగతి గదిలో 4 ట్యూబ్ లైట్లు, 2 ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల సమార్థ్యం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్న లెక్క కూడా చేయలేకపోవడంతో ఉపాధ్యాయులు, ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో ను ఆదేశించారు.డ రేవల్లి కస్తూర్బా పాఠశాలను సందదర్శించిన కలక్టర్ విద్యార్థులు, ఉపాధ్యా యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారికి సీసీరోడ్డు, భవనం ముందు గ్రౌండ్ లేవలింగ్, స్ట్రీట్ లైట్లు, డ్రైన్ వాటర్ బయటికి వెళ్లేందుకు కాలువ, లైట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ ను ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా లెక్కలు బోధించారు. అనంతరం రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. రిజిస్టర్, గదులు, పరిసరాలు పరిశీలించారు. డాక్టర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరః వెంట మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, వనపర్తి ప్రత్యేక అధికారి యాద య్య, వైద్య అధికారి డా.సాయినాథ్‌రెడ్డి, రేవల్లి తహసీల్దార్ కే.లక్ష్మీ దేవి, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించాలి: అదనపు కలెక్టర్

పెబ్బేరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి మొక్కలను నాటాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన పెబ్బేర్ మున్సిపాలిటీలో పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముందుగా అయ్యవారిపల్లిలో పర్యటించి పనులను పరిశీలించారు. గ్రామంలో మొక్కలు విరివిగా నాటాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చ టించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీవో, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేయొద్దు

పాన్‌గల్: పరిశుధ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మండల మండల కేంద్రంలోని దళితవాడ, అన్నారం గ్రామం లో ఆయన పర్యటించారు. మండల కేంద్రంలోని దళితవాడను సందర్శించిన ఆయన అక్కడ పారిశుధ్య లోపాన్ని గుర్తించి గ్రామ కార్యదర్శి, మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో స్వచ్ఛందనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు వ్యాధులు ప్రభలకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత: పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురపాలక స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయ పరిసరాలను మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు శుభ్రం చేశారు. అమరచింత మున్సిపాలిటీని స్వచ్ఛ ధనం-పచ్చదనం పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులకు లక్ష్మప్ప ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.రమేష్ రెడ్డి, పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్, చైర్ పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

నవతెలంగాణ-అమరచింత

అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరచింత మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక పోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువులకు దూరమౌతున్నారని ఆందోళన వ్యక్తం చేసశారు. ప్రభుత్వం స్పందించి అమరచింత మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేయాలన్నారు. పాఠ్య పుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని ఎన్‌సీఈఆర్‌టీ వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. రాఘవ, ఆది, ఉపాధ్యక్షుడు అనిల్, సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె సఫాయిని విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రవ్యాప్తంగా గురువారం పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు చేపట్టనున్న సమ్మె సఫాయి బంద్ ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, సహాయ కార్యదర్శి సూర్య వంశం రాము పిలుపు నిచ్చారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో డీపీఓ రమణమూర్తికి సమ్మె నోటీ సు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ పేరుతో తీసుకొచ్చిన విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయటంతో విద్యుత్తు స్తంభాలెక్కిన కార్మికులు ట్రాక్టర్ నడిపిన కార్మికులు అనేకమంది చనిపోయారన్నారు. కార్మికుల వేతనాలు, హక్కుల అమలు, మల్టీపర్పస్ రద్దు వంటి అంశాలపై ఈ సమ్మె చేపడుతు న్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న పంచాయతీ కార్మికులందరూ గురువారం ఉదయం వనపర్తి జిల్లా మర్రికుంట పాల కేంద్రం వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

హెచ్‌సిఎల్ టెక్ కంపెనీ సాఫ్ట్‌వేర్ రంగంలో డీపీఓ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని డిఐఓ ఏ.అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఈసీ, హెచ్‌ఈసి, బైపిసి, ఒకేషనల్‌లో 2023 -24 విద్యాసంవత్సరంలో 75 శాతం అంతకంటే ఎక్కువ మార్కులతో ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 9న ఉదయం 10 గంటలకు రాజీవ్ చౌక్ దగ్గర గల ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్‌లో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8317638406 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రమాదపుటంచులో రాజావారి బంగ్లా

- పాలిటెక్నిక్ కళాశాల

నేల మాలిగలోకి చేరిన వర్షం నీరు

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజావారి బంగ్లా (పాలిటెక్నిక్ భవనం) ప్రమాదపుటంచులో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పాలిటెక్నిక్ కళాశాల భవనం నేలమాలిగలోకి వర్షపు నీరు చేరింది. శిథిలా వస్థకు చేరుతున్న భవనంలోకి వర్షం నీరు చేరితే భవనం కూలే పరిస్థితి ఉంటుందని స్థానికులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. బంగ్లా పునరుద్ధరణ పనుల కోసం గత ప్రభుత్వంలో నిధులు విడుదలయ్యాయి. ఎన్నికల నేపథ్యంలో భవనం మరమ్మతు పనులు ప్రారంభం కాలేదు. దీంతో రాష్ట్రానికి వన్నె తెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రమాదంలోకి నెట్టబడుతుంటున్నారు. గత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బంగ్లాకు ముందు వైపు నిర్మించిన సీసీ రోడ్డు ఎత్తు పెంచడం వల్లే వర్షపు నీరు భవనం లోపలికి చేరుతుందంటున్నారు. వర్షపు నీరు నేల మాలిగలోకి చేరడంతో బేస్మెంట్ కుంగిపోయే అవకాశం ఉంటుందంటున్నారు. వర్షం నీరు ఇలానే చేరితే చారిత్రాత్మక భవనం కూలిపోయే ప్రమాదం ఉందని జిల్లా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాజ భవనాన్ని రక్షించాలి

రాజావారి భవనంలోకి నీరు వెళ్లిందన్న విషయాన్ని తెలుసుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ బుధవారం భవనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా రాజభవనాన్ని రక్షించాలని ఐక్యవేదిక పోరాటం చేసి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. వారి ద్వారా ఆర్థిక శాఖకు ఎస్టిమేట్ పంపారని, అప్పట్టి మంత్రి రూ.22 కోట్లు మంజూరు చేయించగా టెండర్లు వేశారన్నారు. ప్రభుత్వం మారాక అవిరద్దు కావడంతో కొత్త జీవో తెచ్చానని ఎమ్మెల్యే మెఘా రెడ్డి కూడా త్వరలో పనులు స్టార్ట్ చేస్తామని చెప్పారన్నారు. వెంటనే పనులు మొదలుపెట్టి రాజావారి భవనాన్ని కాపాడి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. ఆయన వెంట శివకుమార్, రమేష్, బాలు, గౌనికాడి యాదయ్య ఉన్నారు.



నీటిని పరిశీలిస్తున్న ఐక్యవేదిక నాయకులు

కేరళ వరద బాధితులను ఆదుకుందాం

సీపీఎం పట్టణ కార్యదర్శి కురుమయ్య

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో షాపు యజమానులతో వయనాడు వరద బాధితుల సహాయార్థం సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రూ.13,400 విరాళం సేకరించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి కురుమయ్య మాట్లాడుతూ ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చర్యలు విరిగిపడి సుమారు 300 మందికి పైగా మరణించారన్నారు. అదేవిధంగా కొన్నివేలమంది నిరాశ్రయులయ్యారన్నారు. బాధితుల సహాయం కోసం విరాళాలు అందజేయాలని కోరారు. సేకరించిన డబ్బును సిపిఎం రాష్ట్ర కమిటీ ద్వారా వాయునాడు బాధితులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, ఎం ఉమా, సాయి లీల , జి.రాబర్ రాబర్ట్ మద్దిలేటి గోర్ల భాస్కర్ జి బాలస్వామి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : మండలం తెల్లరాళ్లపల్లి గ్రామం లో కేరళ రాష్ట్ర వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. జమ్ములయ్య మాట్లాడుతూ మానవతాదృక్పథంలో ప్రతి ఒక్కరూ విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు జమ్ములయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





నిందితులకి జైలు శిక్ష

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలో 2022 సంవత్సరంలో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులకు మంగళవారం వనపర్తి కోర్టు జైలు శిక్ష విధించినట్లు . ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు2022 సెప్టెంబర్ 11న శ్రీనివాసులుకు చెందిన లక్ష్మీదుర్గ మార్ట్ హార్వెస్టర్ షోరూం లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 14 వెల నగదును దోచుకెళ్లారని, అలాగే పక్కన ఉన్న బాలాజీ హెూమ్ నీడ్స్ షాపు షట్టర్ తీసి అందులో 1000 రూపాయల నగదును దోచుకెళ్లారని బాధితులు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ రామస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా చేసి మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన సంజీవ్ ఉమ్మాజీ, సయ్యామ్ సలీం షేక్, చోరీకి పాల్పడ్డట్లు గుర్తించి వారిని అరెస్టు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జానకి నేరస్తుల పై నేరము రుజువు కావడంతో 18 నెలల 6 రోజులు జైలు శిక్ష విధించినట్లు హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.నేరస్థులకు శిక్ష పడడానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత , కోర్టు కానిస్టేబుల్ ఖలీద్ కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.

జేఎన్టీయూలో మెగా జాబ్ మేళా

వనపర్తి : పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి ఆధ్వర్యంలో హైదరాబాదులోని జేఎన్టీయూలో ఈ నెల 10, 11వ తేదీలలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.

12న దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం

నవతెలంగాణ-కందనూలు/ తెలకపల్లి

సమగ్ర శిక్ష తెలంగాణ, కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న భవిత కేంద్రంలో ఈనె 12న దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డీఈవో గోవిందరాజు, తెలకపల్లి ఎంఈఓ చంద్రుడు నాయక్ తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 18 ఏళ్ల లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే పిల్లల అంగవైకల్యం కనిపించే విధంగా రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వైకల్యం ధ్రువీకరణ పత్రం, యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు లేదా దరఖాస్తు చేసుకున్న రసీదు, సదరం సర్టిఫికెట్ లేదా యూడీఐడీ కార్డు లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర వైకల్యం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువ పత్రం లేదా రేషన్ కార్డు తీసుకొని శిబిరానికి ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. వైద్యులు విద్యార్థులను పరీక్షించి, అవసరమైన పరికరాలను గుర్తించి, వాటిని తయారు చేయించి, మరొక శిబిరంలో ఉచితంగా అందజేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా విలీన విద్య సమన్వయకర్త వెంకటయ్య (9491868855), ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి (9951432712), నాగిళ్ళ బాల్ నరసింహా (9912219075) లను సంప్రదించాలని వారు తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని కొల్లాపూర్ పట్టణ-2 ఎస్సై గోపాల్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై బుధవారం శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగాని శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని సైబర్ నేరాల బారీన పడకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువకులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా క్రమశిక్షణతో చదువుకుని స్థిర పడాలన్నారు. ఆపదలో ఉన్న వారు టోల్ ఫ్రీం నంబర్లు 108, 100, 1093, 181లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలను పొందాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కిషన్ సింగ్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన సందర్శన

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో బుధవారం పల్లె దవాఖాన కేంద్రాన్ని బుధవారం సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ తారాసింగ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆశా వర్కర్స్ గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు సూచాలని తెలిపారు. ఆస్పత్రి దగ్గరికి వచ్చిన పలువురు రోగులను పరిశీలించి డాక్టర్ మెడిసిన్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య, సిస్టర్స్ రాదభాయ్, జ్యోతి, ఆశా వర్కర్స్ చంద్రకళ, పద్మ పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య

నవతెలంగాణ-తిమ్మాజిపేట



కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో జంగయ్య పాల్గొని ఉపాధ్యాయులను ఉద్యేశించి ప్రసంగించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా కేజీబీవీ సిబ్బందికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించలన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎంఈఓ, డీవై ఇఓ, డైట్, బీఎడ్ లెక్చరర్స్, జేఎల్ ప్రమోషన్స్ ఇచ్చి అన్ని ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దలంచాలని ఆయన ప్రభుత్వాని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షు లు ప్రధాన కార్యదర్శి ఎండి.నజీర్, ఎం.శ్రీనివాస్, నాయకులు రాధకృష్ణ, లక్ష్మణ్, రాములు, కుర్మయ్య, ఎల్లయ్య, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

వాక్సినేషన్ నమోదులో వందశాతం చేరుకోవాలి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవికుమార్ నాయక్

నవ తెలంగాణ-బిజినేపల్లి



వాక్సినేషన్ నమోదులో వందశాతానికి చేరుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నారు. బుధవారం బిజినేపల్లి, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలని ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సిన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాక్సినేషన్ డ్యూ లిస్ట్ ప్రకారం ముందుగా గుర్తించిన అర్హులైన వారందరికీ వందశాతం వాక్సిన్ వేయించాలని, వాక్సిన్ వేసిన వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని రేపు,ఎల్లుండి మీమీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు సబ్ సెంటర్లలో పాల్గొని స్వచ్ఛత పాటిస్తూ మొక్కలు నాటాలని ,ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లపై వేధింపులు వెంటనే ఆపాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు




జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ రంగంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై రాజకీయ నాయకులు, అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంగా ఆ పార్టీకి అనుకూలంగా పనిచేసిన అంగన్వాడీ టీచర్ల భర్తలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేశారనే కక్ష తోటి గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ టీచర్లపై రాజకీయ వేధింపులు చేయడం సరికాదన్నారు. 50ఏళ్లుగా అంగన్వాడీ రంగంలో పనిచేస్తున్న ఈ మధ్యకాలంలో రాజకీయ వేధింపులు అధికమయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ నాయకులు అనుకూలంగా అధికారులు పనిచేస్తూ ప్రతిచిన్న విషయానికి షోకాస్ నోటీసు ఇవ్వడం సరైన నిర్ణయం కాదని, ఈ పద్ధతి వెంటనే మానుకోవాలన్నారు. అందులో భాగంగా ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లపై రాజకీయ నాయకుల అధికారుల వేధింపులు వెంటనే మానుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.గీత, తదితరులు పాల్గొన్నారు.

దళితులను అడ్డుపెట్టి రాజకీయం చేయడం తగదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి

నవతెలంగాణ-ఉప్పునుంతల



దళితులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సూపర్వైజర్, సీడీపీఓ తనిఖీలలో భాగంగా లక్ష్మాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో విధి నిర్వహణ లోపం వలన, లబ్దిదారుల సూచన మేరకు ఉన్నత అధికారులు అంగన్వాడీ టీచర్‌పైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు ఇదివరకే జరిగినప్పటికీ మళ్లీ తనిఖీలో భాగంగా జరిగిన సంఘటనకు వివరణ కోరగా వాటికి పొంతనలేని సమాధానం చెప్పలేక ఆత్మహ్యకు పాల్పడ్డారన్నారు. ఈ విషయాన్ని సమర్థించాల్సిన నాయకులు దీని బేసిగ్గా చేసు కొని మండలం బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. గతంలో వారికి అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. వారు చేసిన పొరపాటు వల్ల సస్పెన్షన్ అయినప్పటికీ తిరిగి విధుల్లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీని గుర్తు చేశారు. అక్కడ జరిగిన సంఘటనలో స్థానిక నాయకత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు రామచంద్రయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నారమోని భాస్కర్, లక్షమయ్య, రాంబాబు, స్వామి, నివాస్, కాశీం పాల్గొన్నారు.

హాస్టల్ నోటు బుక్స్ కిరణా షాపుల్లోకి..

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్

నవతెలంగాణ-బల్మూరు



మండలంలోని కొండనాగుల గ్రామంలో గత కొంతకాలంగా ఎస్టీ హాస్టల్‌కు, బీసీ హాస్టల్‌కు సంబంధించిన నోటుబుక్కులు కిరణ్ షాప్‌లో దొరుకుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఈ నోటు పుస్తకాలను దుకాణాలలో 40 రూపాయల చొప్పున అమ్ముతున్నారని తెలిపారు. బుధవారం గ్రామంలోని కిరాణా షాపులు కేవీపీఎస్ బృందం తనిఖీ చేశారు. తనిఖీ చేస్తున్న సమయంలోనే రెండు కిరాణా షాపులు బుక్కులు బయటకు వచ్చాయని.. ఇవి ఎక్కడని ప్రశ్నించగా కిరాణా దుకాణ యజమానులు చెప్పడం లేదని, తక్షణమే అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్‌కి ఇన్ఫర్మేషన్ ఇవ్వగా పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీ చేశారని తెలిపారు. కిరాణా షాప్‌లకి హాస్టల్ నోట్ బుక్స్ ఎక్కడి నుంచి వచ్చాయనేది విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సంతోష్, కార్తీక్, మల్లేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం యజ్ఞంలా నిర్వహించాలి

- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్
- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, కలెక్టర్ బాధావత్ సంతోష్ పిలుపునిచ్చారు. బుధవారం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో కలెక్టర్‌తో కలిసి పర్యటించారు. మహిళలు అధికారులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భవనం వద్ద న నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించి నీరు ఇంకుడు గుంతలోకి వచ్చేలా చేయడం పట్ల అక్కడ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో, పాఠశాలలు, కార్యాలయాల వద్ద తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్య కార్యదర్శి కోరారు. ప్రభుత్వం ద్వారా రైతులకు రుణమాఫీ, రైతుబంధుతో పాటు ఆయా పథకాలు, వారికి అందుతున్న తీరును, అందుకు సంబంధించిన వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఆధార్, రేషన్ కార్డులు లేని వారు ఎంత మంది ఉన్నారనే విషయాలను తెలుసుకొని... ఇప్పటికీ రేషన్ కార్డులు లేని వారు వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా డీటీడబ్ల్యూఓకు సూచించారు. ఈ సందర్భంగా తమకు ఐటీడీఏ కింద బోర్లు వేయించాల్సిందిగా కొందరు రైతులు ఆయన దృష్టికి తీసుకురాగా అందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి బోర్లు వేయిస్తామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో దేవ సహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పెంట్లవెల్లి కేజీబీవీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి కస్తూరిబా బాలికల విద్యాలయం విద్యార్థుల తాగునీటి సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇటీవలే కేజీబీవీ సందర్శించిన సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన హామీ ప్రకారం బుధవారం కేజీబీవీలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. విద్యార్థినీలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. సోమవారం కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలోని కేజీబీవీల విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో పెంట్లవెల్లి కేజీబీవీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచనల మేరకు కలెక్టర్ బుధవారం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించారు. ఈ మేరకు కలెక్టర్ కేజీబీవీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా నాణ్యమైన భోజనాన్ని, శ్రేష్ఠమైన నీటిని అందించాలని, పరిశుభ్రత పాటించాలని సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఇటీవలే అదనపు బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారికి సూచించారు. తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు కేజీబీవీ విద్యార్థులు మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-అచ్చంపేట

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో వరద బాధితులకు అచ్చంపేట పట్టణంలో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్, మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ మాట్లాడారు. కేరళ రాష్ట్రంలో వయనాడులో కొండ చర్యలు విరిగిపడి వర్ష బీభత్సం సృష్టించింది. వయనాడులో 350మంది పైచిలుకగా మరణించారు. వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి విరాళాలు సేకరణ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కేరళ రాష్ట్ర వయనాడ్ బాధితులను ఆదుకోవాలని సూచించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందరూ దాతలు ముందుకు వచ్చి కేరళ రాష్ట్ర వయనాడ్ బాధితులను ఆదుకోవాలన్నారు. ఇప్పటికే సినిమా హీరోలు, కొంతమంది దాతలు ముందుకొచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, హరి, కేవీపీఎస్ నాయకులు సంతోష్, కార్తీక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, పార్వతమ్మ, శివలీల, రజిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





తాడూరు : కేరళ రాష్ట్రం వయినాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సానికి గురై కొండ చర్యలు విరిగిపడి పెద్ద ఎత్తున విపత్తు సంభవించిందని దేశ ప్రజలందరూ స్పందించి మానవతా దృక్పథంతో ఆ ప్రజలను ఆదుకోవాలని కేవీపీస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో విరాళాలను సేకరించారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

పేద బడుగు బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీంద్ర, నిజాం, కావలి శ్రీను, పద్మమ్మ, వైస్ ఎంపీపీ నిర్మల, మండల మహిళా అధ్యక్షురాలు భార్గవి, మాజీ ఎంపీటీసీ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందాలంటే అధికారులు నాయకులు ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని బిజినపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీని చేశారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కథలప్ప, ఎమ్మార్వో శ్రీరాములు, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, మండల అధ్యక్షులు మిద్ది రాములు, మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, మాజీ సర్పంచ్ అవంతి, ఉపసర్పంచ్ నాగేష్ రెడ్డి, నాయకులు తిరుపతయ్య, వెంకటస్వామి, హరీష్ రెడ్డి, మిద్దె ముక్తార్, రామచందర్, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ గొర్ల అంజి, తదితరులు పాల్గొన్నారు.





తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరం

- అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ

నవతెలంగాణ-తిమ్మాజిపేట



తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అరుణ్, హెల్త్ సూపర్వైజర్ మనీకు మారి, ఏపిఎం శ్రీహరి, అంగన్వాడి టీచర్లు శారదా, పద్మ ఆయలు అస్మ బేగం, షహనాస్ బేగం, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.



తెలకపల్లి : తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పద్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వడానికి ప్రోత్సహించడం అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు అక్సరీ, లక్ష్మి, చంద్రకళ, రామచంద్రమ్మ, రాధ, తల్లులు మమత, రజిత, మాధవి, చాంద్బి, భాగ్య, దేనా, జె.శివలీల, నాగలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.



కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ కృష్ణమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లిపాలు ఆరోగ్యమన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.

నవోదయలో ప్రారంభమైన క్రీడా సమ్మేళనం

నవతెలంగాణ-బిజినేయపల్లి



మండలంలోని వట్టెం నవోదయ విద్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నవోదయ విద్యాలయాల క్రీడల సమ్మేళనం గురువారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రారంభమయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్ ముఖ్య అతిథిగా, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డా.కుమార్, ఆర్ అండ్ బీ డీఈ రమాదేవి, ఉయ్యాలవాడ బాలికల గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ లలిత అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల జవహర్ నవోదయ విద్యాలయాల నుండి విచ్చేసిన క్రీడాకారులు, వారి ప్రతినిధుల సమక్షంలో అతిథులు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ జిల్లాల క్రీడా ప్రతినిధులు వారి వారి నవోదయ విద్యాలయాల జెండాలను ఒక్కటిగా చేర్చి క్రీడా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ నవోదయలో విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వటం హర్షణీయమని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడా స్ఫూర్తిని సమ సమాజానికి చాటాలని, క్రీడల్లో ప్రతిభ చూసి చూపించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశనుండే క్రీడా స్ఫూర్తితో వృద్ధి చెందితే భవిష్యత్తులో వారి లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. విద్యతో ఆరోగ్యంగా వుండాలంటే క్రీడలు చాలా అవసరమన్నారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ మాట్లాడుతూ విద్యాలయ క్రీడ సమ్మేళన విశేషాలను, ఇక్కడ నిర్వహించే వాలీబాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ లాంటి అంశాలలో ఎంపికైన ఉత్తమ క్రీడాకారులను రీజినల్ స్థాయికి పంపుతామన్నారు. ఎస్కార్ట్ సిబ్బంది సమక్షంలో ఆటల పోటీలు ప్రారంభించారు. క్రీడా జ్యోతి వెలిగించాక అధికారికంగా సమ్మేళనాన్ని ప్రారంభించారు. వివిధ విభాగంలలో వివిధ స్థాయిలలో బాలురు, బాలికలను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆహుతులను అలరించాయి.

మహిళలు అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా షీ టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి

నవతెలంగాణ-తాడూర్

మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని జిల్లా షీ టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మెడిపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షీ టీమ్ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ టీ సేఫ్ యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రయాణంలో ఉన్న అమ్మాయిలు, మహిళలు ఈ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడు తప్పక ఉపయోగించాలన్నారు. అలాగే సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని జాగ్రత్తగా ఉండాలే తప్పా అధైర్య పడొద్దన్నారు. వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండ షీ టీమ్‌ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులపై అసాంగిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ సంస్థ చూస్తూ ఊరుకోదని అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు, ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీమ్ పనిచేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. అలాగే విద్యార్థులు సోషల్ మీడియా వాడకం గురించి, అలాగే భరోసా కేంద్రం యొక్క సేవలు పోక్ సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్, ఉపాధ్యాయులు షీ టీమ్ సభ్యులు వెంకటయ్య, భరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.



సత్తాచాటిన జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు

నవతెలంగాణ-కందనూలు



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి 3వ జాతీయ జావలిన్ త్రో డే పురస్కరించుకొని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి జావిలింత్రో విభాగంలో ఎస్.బుచ్చమ్మ స్వర్ణ పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో మనిషా రజత పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో దివ్య కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోక్యో ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా చారిత్రాత్మక బంగారు పతకాన్ని సాధించిన జ్ఞాపకార్థం ఆగస్టు 7న జాతీయ జావెలిన్ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. టోక్యోలో స్వర్ణ పతకంతో, 2008 బీజింగ్ గేమ్స్‌లో అభినవ్ బింద్రా స్వర్ణ పతకా న్ని సాధించిన తర్వాత చోప్రా భారతదేశం నుండి రెండవ వ్యక్తిగత స్వర్ణ పతక విజేతగా నిలిచాడని గుర్తుచేశారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 88.13 మీటర్ల త్రోతో రజత పతకాన్ని సాధించిన మొదటి భారతీయ అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడని కొనియాడారు. కార్యక్రమం లో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియే షన్ ప్రెసిడెంట్ స్టాన్లీ జోన్స్,స్టేట్ సెక్రటరీ సారంగపాణి, డాక్టర్ హరిప్రకష్, రంగారెడ్డి సెక్రటరీ గోపి, అథ్లెటిక్స్ కోచ్ సాయిరెడ్డి, జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడేద్దు మృతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల పరిధిలోని రాళ్లచెరువు తండాలో భాష అను రైతుకు చెందిన కాడేద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. వ్యవసాయ పొలంలో ఎద్దును కట్టివేసి బుధవారం సాయంత్రం ఇంటికి వెళ్ళాడు. తిరిగి ఉదయం వచ్చి చూసేసరికి ఎదురు ట్రన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్తు వైరు తగిలి కాడేద్దు మృతి చెందినట్లు తెలిపారు. దాని విలువ రూ.60వేలు ఉంటుందని రైతు తెలిపారు.

లేగదూడను ఎత్తుకెళ్ళి చంపి తిన్న చిరుత

నవతెలంగాణ-బిజినేపల్లి



మరోసారి చిరుత పంజ విసిరింది. చిరుత సంచారంతో బెంబేలెత్తున్న గంగారం ఆటవీ ప్రాంత తాండవాసులకు వసురాం తాండలో మంగళవారం రాత్రి రాత్రావత్ మాన్యనాయక్‌కు చెందిన లేగదూడను ఎత్తుకెళ్ళి చంపి చిరుత సగం తిని వదిలేసి వెళ్ళిందని బుధవారం ఉదయం తెలియడంతో తాండల్లోని గిరిజనులు భయాందోళనకు గురయ్యారు. నాలుగైదు నెలలుగా చిరుతల సంచారంతో కీమ్యాతాండ, భీముడి తాండ, మీట్యాతాండ, పులి సింగ్ తాండ, వస్తురాం తాండ, అలుగు తాండ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు చిరుత లను అటవీ ప్రాంతం నుంచి తరలించి తమ ప్రాణాలకు భరోసా కల్పించాలని అటవీ శాఖ అధికారులను వేడుకుంటున్నారు. అయితే ఫారెస్టు అధికారులు ఎవ్వరు కూడా అడవిలోకి పశువులను, మేకలను మేతకు తీసుకెళ్ళవద్దని, అటవీ సమీపంలో ఉన్న పొలాల రైతులు ఒక్కరిగా కాకుండా గుంపులుగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే అటవీ జంతువులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దని, జంతువుల సంచారం ఉన్నట్లు అనుమానం కలిగితే తమకు సమాచారం ఇవ్వలని తెలిపారు. చిరుత దాడిలో మృతి చెందిన లేగదూడ యజమానికి ఆటవీ శాఖ అధికారులు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించి అదుకోవాలని పలువురు కోరారు.

ముసురుకు కూలిన మిద్దె..

తృటిలో తప్పిన ప్రాణాపాయం



బిజినేయపల్లి : మండలంలోని నంది వడ్డెమాన్ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన ముసురు వానకు బుధవారం ఉదయం ఆకస్మాతుగా మిద్దె కూలి కిందపడింది. బాధితులు నజీర్, సుల్తానాలతో పాటు వారి కుటుంబ సభ్యులంతా నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకుంటూ ఆరుబయట ఉన్నారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో భయంతో వెళ్ళి చూడగా ఇంటి పైకప్పు కూలింది. పక్కనే బాధితుడి తల్లి కాలుపై చిన్న చిన్న మట్టి దిబ్బలు పడి స్వల్ప గాయాలయ్యాయి. ఒకవేళ రాత్రి సమయంలో మిద్దె కూలి ఉంటే కుటుంబం అంతా శిథిలాల కింద సమాధి అయ్యేవారని, ఇంట్లో లేని సమయంలో జరగడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని ఊపిరి పీల్చుకున్నారు. నిరాశ్రయులైన బాధితులకు గ్రామానికి చెందిన రాజేష్ శెట్టి, విష్ణువర్ధన్ రెడ్డిలు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

బైకు.. కారు ఢీ.. యువకుని గాయాలు

వెల్దండ : మండల పరిధిలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి సబితా ఫామ్ సమీపంలో కారు, బైకు ఎదురెదురుగా ఢీకొని వంగూరు మండలం మాచినోనిపల్లి గ్రామానికి చెందిన శివ అనే యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలోకి వెళ్తే.. వంగూరు మండలం పరిధిలోని మాచినోనిపల్లి గ్రామానికి చెందిన శివ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణానికి వ్యక్తిగత పని నిమిత్తం వెళ్తుండగా వెల్దండ సమీపంలో ఎదురుగా హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్తున్న కారు ఢీకొన్నాయి. దీంతో శివకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి గాయాలైన శివను వెల్దండ సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులను సంప్రదించగా ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టినాను రాష్ట్ర సచివాలయంలో బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గంలోని జిల్లా మెడికల్ కాలేజ్, జిల్లా ఆసుపత్రి ప్రైమరీ హెల్త్ సెంటర్లలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే నారాయణపేట జిల్లా మెడికల్ కాలేజీలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, జిల్లా మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం సాగు భూములను కోల్పోయిన బాధితులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని కోరారు. జిల్లా ఆసుపత్రిలో, వివిధ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పూర్తిస్థాయిలో డాక్టర్ల నియామకాలు వెంటనే చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు.

వాయినాడు బాధితులకు విరాళాల సేకరణ



నవతెలంగాణ - మక్తల్

సీపీఐ(ఎం) రాష్ట కమిటీ పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ బాధితులకు విరాళాలు సేకరణ మక్తల్ పట్టణంలో చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని షాపులు, ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి విరాళాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు విరాళాలు అధికారులు, వ్యాపారులను కోరగా మనస్ఫూర్తిగా సహకరించుటకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి, సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి పి.ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజు, సీపీఐ(ఎం) నాయకులు దేవప్ప, నయ్యూమ్, నర్సింలు, ఆంజనేయులు, ఆదోని లక్ష్మణ, తిమ్మప్ప, రాయప్ప, బి.శివ, అశోక్ పాల్గొన్నారు.

సంగంబండ ప్రాజెక్టు ముడు గేట్ల ఎత్తివేత



నవతెలంగాణ - మక్తల్

కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మక్తల్ మండల పరిధిలోని సంగంబండ ప్రాజెక్టుకు ఎక్కువ నీరు వచ్చి చేరుతోంది. కేపాసిటి కంటే ఎక్కువ నీరు చేరడం వల్ల సంబంధిత అధికారులు ముందస్తుగా బుధవారం మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా మూడు గేట్ల ద్వారా నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమ సుందర్, కృష్ణా రెడ్డి, కేశవర్దన్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - నారాయణపేట

చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బీకేఎస్ కార్యాలయంలో బుధవారం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీకేఎస్ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప మాట్లాడుతూ ప్రపంచానికి రైతు ఆహారానందిస్తే చేనేత కార్మికుడు వస్త్రాలు అందిస్తున్నారన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. మానవులకు దేశానికి ఎంత ప్రాధాన్యత ఉన్నవో వారిని గౌరవించడం మన విధి, అందుకు నారాయణపేట చేనేత కుటుంబానికి చెందిన పట్టణవాసి వెంకటేష్, కమలాపూర్‌కు బీకేఎస్ పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప శాలువాతో సన్మానించారు. అనంతరం బీకేఎస్ ఉపాధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకోబా, అనంత్ రెడ్డి, ప్రభువు మిస్కిన్, రాఘవేంద్ర, మల్లేష్, కలప చారి, మహదేవ్, సత్య నారాయణ, హనుమంతు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షాలతో పొంగుతున్న వాగులు



నవ తెలంగాణ - ఊట్కూర్

బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మండలంలోని వాగులు వంకలు, పొంగి పారుతున్నాయి. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో చెరువులలో నీళ్లు పుష్కలంగా కనిపిస్తున్నాయి. మండల పరిధిలోని ఇడ్లూరు వాగు ప్రవహిస్తుంది. మల్లెపల్లి గ్రామ సమీపంలో రహదారిపై ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి, శంషేర్ బండ గ్రామలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో మూడు గ్రామాల ప్రజలు మల్లెపల్లి గ్రామం సమీపంలో పారుతున్న వాగు నీళ్ల నుండి కాలినడక వెళ్లిపోయే పరిస్థితి నెలకొన్నది. మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మల్లేపల్లి గ్రామం దగ్గర వాగుకు బ్రిడ్జ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి నిర్మాణం అయ్యే విధంగా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం : డీపీఆర్ఓ

నవతెలంగాణ - నారాయణపేట

డీఆర్డీఏ పీడీ రాజేశ్వరి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయిన సందర్భంగా బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీపీఆర్ఓతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, అబ్దుల్ ఖలీల్, ఏఎస్‌డబ్ల్యూఓ ఉమాపతి, డీఆర్డీఏ అడిషనల్ పీడీ అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ రాజేశ్వరిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆమె జిల్లాకు చేసిన సేవలను ప్రశంసించారు.



తొందరగా ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ధరణి దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ రెవిన్యూ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధుమోహన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలలో పెండింగ్‌లో ఉన్న పాత, కొత్త దరఖాస్తులు మండలాల వారీగా ఎన్ని ఉన్నాయని తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. గత శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ తర్వాత ఒక్కో మండలంలో ఎన్ని పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేశారని తహసీల్దార్లను ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. పాత దరఖాస్తులకు పరిష్కరిస్తూనే కొత్త వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ రెండు రోజుల్లో ధరణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని చెప్పారు. సమీక్షలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

కేంద్ర ,రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని నేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో రాష్ట్ర చేనేత జౌళి శాఖ నారాయణపేట జిల్లాకు రెండు చేనేత క్లస్టర్లు మంజూరు చేయడం జరిగిందని అందులో నారాయణపేట క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రూ.75.54 లక్షలు(129 మంది), కోటకొండ క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రూ.92.47లక్షలు (187 మందికి) మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నేత కార్మికుల కోసం రైతు బీమా మాదిరిగా నేతన్న బీమా అనే పథకాన్ని రెండేళ్ల క్రితం ఇదే రోజున (ఆగస్టు 7న) ప్రకటించడం జరిగిందని, ఏడుగురు చేనేత కార్మికులు చనిపోతే ఈ పథకం కింద ఒక్కొక బాధిత కుటుంబానికి రూ.5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా ఇప్పటిదాకా 1251 మంది చేనేత మర మగ్గముల కార్మికులను చేర్పించి వారి ఆర్‌డీ-2 ఖాతాల్లో రూ.383.64లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. వీరితో పాటు ప్రధానమంత్రి చేనేత ముద్ర రుణ పథకం కింద 2024-25 కి గాను 9 మంది నేత కార్మికులకు రూ.10.30 లక్షల వ్యక్తిగత రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పావలా వడ్డీ పథకం కింద చిన్నజట్రం చేనేత సహకార సంఘానికి 2022 నుంచి 2023 వరకు 5 త్రైమాసికములకు గాను రాష్ట్ర చేనేత జౌళి శాఖ రూ.లక్షా 6 వేల 391 మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులతో పాటు రూ.25 వేల నగదు పురస్కారాలు దక్కించుకున్న కోస్గి మండలం హకీం పేట కు చెందిన కందురి శ్రీనివాస్, నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన కత్రి ప్రమీలకు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ పేటలో 400 మగ్గాలకు గాను ప్రస్తుతం 30 మగ్గాలు ఉండటం బాధాకరమని, జిల్లాలో చేనేత రంగం అభివృద్ధి కి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సిరిసిల్లలో చేనేత వ్యవస్థ ఎంత అభివృద్ధి చెందిందో నారాయణ పేట చెనేత వ్యవస్థ అంతకు మించి అభివృద్ధి చెందాలని, అందుకోసం నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, తాను కలిసి ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. ఒక్కప్పుడు 400 ఉన్న మగ్గాలు నేడు 30కి చేరడం బాధ కలిగించే విషయమైనా నారాయణ పేటలో 4వేల మగ్గాలకు చేరినా ఇక్కడి కార్మికులు పని చేస్తారని చెప్పారు. తాను అమరచింత చేనేతల అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడానని, ఈసారి నారాయణ పేట జిల్లా చేనేత రంగం అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడి ఈ ప్రాంత చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నారాయణపేటలో చేనేత వృత్తిని కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్న కార్మికులను కలెక్టర్, ఎమ్మెల్యే సన్మానించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సహా య సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్, ఆర్డీవో మధుమోహన్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏ.డీ. బాబు, కోటకొండ, నారాయణపేట, చిన్నజట్రం చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పడాకుల శ్రీనివాసులు, బత్తుల సతీష్, ఆంజనేయులు, చేనేత కార్మికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి : హెడ్ కానిస్టేబుల్



నవతెలంగాణ - మరికల్

మండల పరిధిలోని తీలేరు గ్రామంలో నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మరికల్ మండలం తీలేరు గ్రామంలోని పాఠశాలలో నీ విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు,సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని, ఆటలు ఆడటం వల్ల శారీరకదారోద్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయన్నారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్‌లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని, కావున విద్యార్థి దశలో సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలోని కోస్గి టౌన్‌లోని పంచాక్షరి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 17న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా ఏర్పాటుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట, కొడంగల్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ జాబ్‌మేళా నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ THREDZ IT గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్‌మేళాలో దాదాపు 50 కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం రూ.12వేల నుండి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఫార్మసీ తదితర విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది. అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో కోస్గి ఎస్సై బాల వెంకటరమణ, నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ వారు చందర్,జీవన్, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షీ టీమ్



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టీ సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చుని షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా చెన్నయ్య తెలిపారు. బుధవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ నం. 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా చెన్నయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలు అమలు చేయాలి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పి.రామాంజనేయులు
- మరికల్ తహసీల్దార్ జమీల్‌కు వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి పి.రామాంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇచ్చిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతు రుణమాఫీ చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ధరణి సమస్యను పరిష్కరించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం నేడు చలో కలెక్టరేట్ కార్యక్రమానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల నాయకులు టి.తిరుమలేష్, పీవైఎల్ డివిజన్ నాయకులు డి.బాలరాజ్, గ్రామ నాయకులు నక్క రామాంజనేయులు, ఎస్.రాజు, చాపల నరసింహులు, సత్యప్ప, రవి, వి.నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల తహసీల్దార్ జమీల్ బుధవారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుల అబ్దుల్లా జెసిపి డ్రైవర్ వర్కర్స్ యూనియన్ మండల సెక్రెటరీ రామ్మోహన్ ,రాజు, గొల్లగోపి, అనంధ్, తదితరులు పాల్గొన్నరు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవ తెలంగాణ - ఊట్కూర్

తల్లిపాలే తరగని నిధి అని ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉపకేంద్రం ఉట్కూర్(బి) పరిధిలోని రిజ్వానా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్ఠమైనవని, స్వచ్ఛమైనవి, ఉచితంగా దొరుకునని ఎటువంటి కలుషితం లేనివని మొదటి మూడు రోజులు వచ్చే ముర్రుపాలలో రోగాలను ఎదుర్కొనే శక్తి ఉంటుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే పాలు పిల్లలకు పట్టించరాదని సూచించారు. ఆరు నెలల తర్వాత మాత్రమే తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వడానికి ప్రారంభించాలని అవగాహన కల్పించారు. నవ మాసాలు మోసి బిడ్డను కనిపెంచడంలో తల్లి పాత్ర చాలా కీలకమైందన్నారు. అలాగే బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు కూడా చాలా ముఖ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు పోషకాలనివడమే కాకుండా పసి వయస్సులు తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా భద్రాతని స్తుందన్నారు మొదటి టీకాగా తల్లిపాలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త కవిత, ఆశా కార్యకర్త లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏ వార్డులో చూసిన కుక్కల బెడద అధికంగా ఉంటుంది. ఎప్పుడు ఎవరిని కుక్కలు కరుస్తాయో తెలియక పట్టణ వాసులు అయోమయంలో ఉన్నారు. ఈ కుక్కల విషయమై సంబంధిత అధికారులకు చాలాసార్లు పట్టణ ప్రజలు మొర పట్టుకున్న ప్రయోజనం లేకపోయింది. ఎట్టకేలకు నారాయణపేట కమిషనర్ సునీత ఆదేశాల మేరకు బుధవారం మాంసం మార్కెట్ ఎదురుగా ఉన్న కుక్కలను బంధించి వాహనంలో డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కుక్కలను బంధించి తీసుకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఎంపీడీవోకు జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కారం కోసం చేపట్టే సమ్మె నోటీసును ఎంపీడీఓ డి.నరేంద్రర్‌కు జీపీ కార్మికులు బుధవారం అందజేసినట్లు సీఐటీయూ మండల కరీంనగర్ ఇంద్రగంటి బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎల్.ఇంద్రకటి బాలస్వామి, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దున్నపోతుల చంద్రయ్య, కార్మికులు మద్దిలేటి, చెన్నమ్మ పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ - మాగనూర్

మాగనూరు మండలం నేరడగం గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం మాగనూరు మండలం నేరేడుగాం గ్రామపంచాయతీలో జరుగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతి ఒక్కరూ కార్యక్రమం విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరం కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, అబ్దుల్ ఖలీల్ గ్రామపంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కుండీలా.. చెత్తకుండీలా..?



నవతెలంగాణ - మరికల్

నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో 167వ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ పై వివిధ రకాల చెట్లను పెంచడానికి చెట్ల కుండీలను ఏర్పాటు చేశారు.కానీ చెట్ల కోసం ఏర్పాటుచేసిన కుండీలలో ఇప్పటి వరకు చెట్లను నాటలేదు.ప్రస్తుతం ఆ చెట్ల కుండీలు చెత్త కుండీలుగా మారి దర్శనమిస్తున్నాయి.వాటిని వ్యాపారస్తులు సైతం చెట్టకుండీలుగా వాడుకుంటున్నారు. ప్రభుత్వం పచ్చదనానికి ఎన్నో కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెట్లను నాటకపోవడంతో పచ్చదనం కనిపించకుండా పోయింది.మరికల్ పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి చెట్ల కుండీలు చెత్తకుండీలాగా వాడుకుంటున్నారు. ఇప్పటికైన అధికారులు చొరువ తీసుకొని 167వ జాతీయ రహదారిపై చెట్ల కోసం ఏర్పాటు చేసిన కుండీలో రకరకాల మొక్కలను నాటి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.





సీఎం సహాయనిధి చెక్కులందజేత

నవతెలంగాణ - గట్టు

సీఎం సహాయనిధి నుంచి మంజూ రైన చెక్కులను చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుకు, ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన ప్రశాంతిలకు చెక్కులను మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ అందజేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివప్ప , నర్సింలు , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దినపత్రికను ఆదరించాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



నవ తెలంగాణ - అలంపూర్

నవతెలంగాణ దినపత్రికను పాఠకులు ఆదరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, రాజు మండల కార్యదర్శి నరసింహ కోరారు. బుధవారం అలంపూర్ మున్సిపాలిటీలో నవ తెలంగాణ దినపత్రిక క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ దినపత్రికలో రైతుల,మహిళల, కార్మికుల నిరుద్యోగుల సమస్యలు ప్రజాప్రతినిధుల అధికారుల దృష్టికి తెచ్చే విధంగా ప్రచురితం అవుతాయని, జాతీయ, అంతర్జా తీయ పరిణామాలపై వ్యాసాలు వస్తాయని, నిరుద్యోగులకు సంబంధించిన కరెంటు అఫైర్స్ ఉంటాయని, బిజినెస్, సినిమాకు సంబంధించిన వార్తలు వస్తాయని తెలిపారు. సంవత్సరం చందా 2 వేల 412 రూపాయలు ఉండగా క్యాంపియన్ సందర్భంగా ఏడాదికి 2 వేల రూపాయలకు, ఆరు నెలలకు చందా ఒక వెయ్యి రూపాయలకు మాత్రమే ఇస్తు న్నామని తెలిపారు.హోటల్లు, టీ స్టాల్స్, హెయిర్ కటింగ్ షాపులకు ప్రత్యేక రాయితీ కింద 1200 రూపాయలకే ఏడాది పేపర్ వేయడం జరు గుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని, నవతెలంగాణ పేపర్‌ను ఉద్యోగులు, కార్మికులు కర్షకులు, ప్రజలు ఆదరించాలని కోరారు.

వేతన చట్టాన్ని సవరించాలి

- జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, ప్రధాన కార్యదర్శి రాజు



నవ తెలంగాణ - అలంపూర్

ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, ప్రధాన కార్యదర్శి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని గుందిమల్ల, బుక్కపురం, కోనేరు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పలు శాలు, రంగాల్లో పని చేస్తున్న వారి జీత, భత్యాలు పెరుగుతాయి కానీ వ్యవసాయ కార్మికుడి జీతభత్యాలు మాత్రం పెరగడం లేదని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని , నిత్యావసర వస్తువులను కొని, తినలేని పరిస్థితుల్లో పేదలు అర్ధాకలితో అలమటిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మికుల రోజు వేతనం పెరగటం లేదని, ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, రోజు రూ. 600 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. గుందిమల్ల, బుక్కపురం, కోనేరు గ్రామాలలో ఉపాధి హామీ పని చేసిన కూలీలకు నాలుగు వారాల డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని, లేనిచో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంటు రోగాలు ప్రబల కుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో ఏండ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను ఎంపీఓ చిన్నయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్ల చుట్టుపక్కల ప్రతి రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే తిరుమలయ్య , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఇంజినీరింగ్ డిప్లొమో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిప్లమాలో ప్రవేశం పొందేందుకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సీ. ఉత్తీర్ణులై ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 11 వరకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్ జరగనున్నట్లు తెలిపారు. మిగితా వివరాలకు ఫోన్ నెంబర్స్ సుధా- 8639166194, శ్రీనివాస్- 9949479427లను సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - ధరూరు



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి మండ లంలోని గువ్వల దిన్నే స్టేజి వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉ న్నాయి. తుమ్మలచెరువు గ్రామానికి వెళుతున్న వ్యక్తి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ట్రా క్టర్ బస్సు రెండు ఎదురెదురుగా వస్తున్న తరుణంలో బైక్ పై నర్సింలు (52) వెళ్తుండగా నందిని నుంచి కేటి దొడ్డికి వెళ్తున్న ట్రాక్టర్లకు గొర్రు కొయ్యలకు వీల్స్ తగిలించుకొని వీల్స్ తలిగి గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను గద్వాల్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు ఆయనకు భార్యతో పాటు పిల్లలు ఉన్నారు.

జూరాలలో 39 గేట్లు ఎత్తివేత

- 5యూనిట్ లో కొనసాగుతున్న విద్యుత్ పత్తి
- స్వల్పంగా పెరిగిన వరద నీరు



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో మంగళవారం అధికారుల సమాచారం మేరకు.. వరద నీరు స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. ఈ సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు 39గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల66వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టులోని 318.516 నీటిమట్టం ఉండగా జూరాలలో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ నుంచి 21వేల402క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులోని నెట్టెంపాడుకు 750 , కోయిల సాగర్ 315, లెఫ్ట్ కెనాల్ 820 , రైట్ కెనాల్‌కు 717 , ప్యానల్ కాలువకు 850 , జూరాల ప్రాజెక్టు నుంచి మొత్తం మీద నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

యువత చేనేత వస్త్రాలను ధరించి, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, కళాకారుల బృదంతో కలిసి ర్యాలీ నిర్వహించారు. చేనేత వస్త్రాలు దరిస్తామని, అందరూ దరించేటట్లు కృషి చేస్తామని, వారసత్వ కళారంగాన్ని కాపాడుతమని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు ఫ్యాషన్ షో ద్వారా చేనేత వస్త్రాలు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పవర్ లూమ్ కంటే చేతి పనితో చేసే హ్యాండ్లూమ్ ఎంతో గొప్పదని, గద్వాల చేనేత చీరలంటే ఎంతో ఖ్యాతి ఉందని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం ముఖ్య ఉద్దేశం చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రజలకు చాటిచెబుతూ ప్రతి ఒక్కరూ చేనేత చీరలను ధరించేటట్లు ప్రోత్సహించాలని అన్నారు. గద్వాల చీరల గొప్పతనాన్ని కలెక్టర్ వివరించారు. చేనేత వృత్తిని అందులోని నైపుణ్యాన్ని యువత తెలుసుకొని నేర్చుకోవా లన్నారు. జిల్లాలో ఫ్యాషన్ షో నిర్వహించడం వల్ల అనేక ప్రాంతాలలో గద్వాల్ చేనేత వస్త్రాల ఉనికి చాటి చెప్పినట్లు అవుతుందని అన్నారు. చేనేత వస్త్రాలు ప్రజలందరూ ధరించాలని , అందరికి అవ గహన కల్పిస్తే చేనేత రంగాన్ని కాపాడిన వారమౌతామని అన్నారు. మాట్లాడటంతో పాటు చేతల్లో కూడా చూపి ంచాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల్ చేనేత వస్త్రాలను అమెజాన్, ఫ్లిప్ కార్డ్, మిత్రా లంటే ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మార్కె టింగ్ చెసి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. చక్కని అభినయంతో ,సాంప్రదాయంగా చేనేత వస్త్రాలు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే గద్వాల చీర అంటే ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. గద్వాల చేనేత చీరలు భౌగోళిక గుర్తింపు పొందిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చేనేత పార్క్ ఏర్పాటు చేయటకు తమ వంతు కృషి చేస్తామ న్నారు. తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా సహకరిసా _మన్నారు. గద్వాల చీరల ఖ్యాతిని ఇంకా పెంచాలని ఫ్యాషన్ షో తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు చేయడం వల్ల గద్వాల చీరలకు మరింత ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. ఫ్యాషన్ షో లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం చేనేత వృత్తిలో నైపు ణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థినులను, వివిధ పాఠశాలలు కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, బ్యాంకర్లకు ఈ సందర్భంగా మెమెంటో, సర్టిఫికెట్లు అందించడంతో పాటు ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు పావలవడ్డీ రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సహాయ సంచాలకులు, చేనేత జౌళి శాఖ అధికారి గోవిందయ్య, గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇండ్లను పంపిణీ చేసేవరకు పోరాడుతాం : సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని లక్కీ డీప్ ద్వారా ఎంపికైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంతవరకు పోరాడుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుంచి లబ్ధిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ విలువైన భూమి దాదాపుగా రూ.68 కోట్లకు పైగా ప్రజాధనం వెచ్చించి డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిర్మించారని, లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి సంవత్సరం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. 1300 కుటుంబాలు 5200 మంది ప్రజల జీవితాలని రోడ్డుపై వేయడం సరికాదన్నారు. ఇప్పటికే గోను పాడు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరాయని, సంఘాల చెరువు దగ్గర ఉన్న ఇళ్లను కూడా ఆ స్థితికి తీసుకురావాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కొంతమంది లబ్ధిదారులు మరణించారని, వారి ఆక్రందనలు చూసైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధుల మనసులు కరగాలన్నారు. పేదలు, వృద్ధులు వితంతువులు అద్దె నివాసాలలో కూలిపోయిన ఇళ్లల్లో నివసిస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి అద్దె ఇళ్లలో జీవనం కొనసాగిస్తున్నారని వాపోయారు. గత సంవత్సర కాలం నుంచి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు స్థానిక ప్రజల చుట్టూ తిరిగి విసిగి వేశారని, వారి బాధలను అర్థం చేసుకొని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ప్రజా పోరాటాలు ఉద్యమాల ద్వారానే రెండు పడక గదుల ఇళ్లను సాధించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగానికి స్థానిక ప్రజా ప్రతినిధులకు ఇలా పంపిణీకి నెల వరకు సమయం ఇద్దామని అప్పటికి పంపిణీ చేయకపోతే లబ్ధిదారులందరినితో సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ఫైల్ ను పంపించామని జిల్లా ఇన్చార్జి ,మంత్రి సంతకం చేయగానే పంపిణీకి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , నాయకుల వెంకటరాజా, ఎల్లప్ప , రాజేష్, నరేందర్ పట్టణంలోని వివిధ వార్డుల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు.



పోస్టల్ బీమా.. కుటుంబానికి ధీమా

- పోస్టల్ డిపార్ట్మెంట్ షాద్ నగర్ డివిజన్ ఇన్స్పెక్టర్ చల్లా రవికుమార్



నవతెలంగాణ - వెల్దండ

పోస్టల్ శాఖలో రూ. 755 తో భీమా చేసి కుటుంబానికి ధీమా కల్పించాలని పోస్టల్ డిపార్ట్మెంట్ షాద్ నగర్ డివిజన్ ఇన్స్పెక్టర్ చల్లా రవికుమార్ అన్నారు. బుధవారం వెల్దండ మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా తపాలా శాఖ అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిచారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సేవింగ్స్ , ఇన్సూరెన్స్ వల్ల ఉపయోగాలు , లాభాలపై వివరించారు . పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతాలు , సేవింగ్స్ బ్యాంక్ , రికర్రింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిదడెంట్ ఫండ్ , సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ అకౌంట్ , ఇన్సూరెన్స్ గురించి క్లుప్తంగా వివరించారు . ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతి సెక్రటరీ పొతేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కుమార్ , వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులను ..
పర్మినెంట్ చేసేంతవరకు పోరాడుతాం

- రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు పోరాడుతాం అని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం, నాగర్ కర్నూల్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పురపాలక సంఘం కమిషనర్ జీ.శ్రీనివాసన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పనిముట్లు ప్రతినెల ఇవాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టీ.కిరణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, జిల్లా నాయకులు ఎండీ యూసుఫ్ , బాపనపల్లి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిత్రహింసలకు గురిచేసిన ..
పోలీసులను సస్పెండ్ చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ -వంగూరు

షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్‌రెడ్డి దళిత మహిళ సునిత పై అకారణంగా దొంగతనం చేశారనే నెపంతో థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురి చేయటాన్ని నిరసిస్తూ వంగూరు మండ ల కేవీపీఎస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాట్లాడుతూ దళిత మహిళను చిత్ర హింసలకు గురి చేసిన ఎస్ఐడితో పాటు ఐదు మంది కానిస్టేబుళ్లను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల అధ్యక్షులు మంత్రి వెంకటయ్య ఉపాధ్యక్షులు పాండు జగన్ తదితరులు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

అర్హులైన లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో అర్హులైన చౌటబెట్ల గ్రామ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు, పూర్తి సహాయ, సహకారాలతో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ రావుల రాఘవేందర్ భార్య రావుల జోస్న గత పదిరోజుల క్రితం మరణించింది. బుధవారం దశదినకర్మ సందర్భంగా తోటి ఫోటోగ్రాఫర్లు అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 40,000/ ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.10,000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై. చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు నేతాజీ గౌడ్, నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు రాఘవులు, అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, షకీల్, వీరేందర్, ఇట్టే శేఖర్, కృష్ణ, అఖిల్, రామస్వామి, బోడ శివకుమార్, మరియు ఫోటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులను..
ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పల్లె దవాఖానాల్లో మిడిల్ ప్రొవైడ్ డ్డాక్టర్లుగా పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్ పీ ఉద్యో గులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత ఈ ఎస్ఐ, పీఎఫ్ ,హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఏఐటీయూసీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బీ ఆంజనేయులు డిమాండ్ చేశారు . బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా ఏ ఐ టీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఏం ఎల్ ఎచ్ పీ ఉద్యోగుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . పల్లె దవాఖానలో ఓపి చూసే వైద్యులుగా నియమించుకుని 12రకాల వైద్య సేవాలతో పాటు 14రకాల కేంద్ర ప్రభుత్వ విధులను కూడా విరితో చేయిస్తున్న కూడా ఇతర ఉద్యోగులతో సమాన జీతాలు ఇవ్వడంలేదన్నారు. ఇక్కడ కూడా శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు . సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాలు ఇచ్చిన అమలు చేయడం లేదన్నారు. పల్లె దవాఖనలతో పాటు ఇతర పనులు చేసినా రూ.29వేల జీతం ఇస్తున్నారని, వీరికి వెంటనే రూ.45 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికే హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించకపోతే ప్రజారోగ్యం ఎలా బాగుపడుతుందని ప్రశ్నించారు. ఎం ఎల్ హెచ్ పీ మిడిల్ ప్రొవైడ్ డాక్టర్లుగా అనేక ఇబ్బందులకు గురవుతూ ఎక్కడ ఏ గ్రామాలకు పంపిన వెళ్లి వైద్య సౌకర్యాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి పని చేసే చోట ఎలాంటి సౌకర్యాలు కూడా కల్పించకపోవడం సరైనది కాదన్నారు. మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు అనేక సేవలందిస్తున్న ఇలాంటి ఎంఎల్‌హెచ్‌పీ మిడ్ ప్రొవైడ్ డాక్టర్లను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా శివతేజ, కో కన్వీనర్లుగా రేణుక, నందకుమార్, హేమావతిని ఎన్నుకోగా అడ్వైజర్స్‌గా సుజాత, శివకుమార్, రోజలీలను ఎన్నుకున్నారు. సభ్యులుగా అజిత్ కుమార్ , వెంకటేశ్వరి, శ్వేత , శిరీష, శైలజ , శిరీష, ప్రేమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషం

- బీఆర్ఎస్ నాయకురాలు ప్రేమలత పల్లయ్య

జోగులంబ గద్వాల : దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషం అని బీఆర్ఎస్ నాయకురాలు ప్రేమ లతా పుల్లయ్య అన్నారు. బుధవారం అయిజ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దళిత మహిళపై ఇంత దాష్టీకమా.. ఇదేనా ఇందిరమ్మ పాలన.. ఇదేనా ప్రజా పాల న..అని ప్రశ్నించారు. దొంగతనం ఒప్పు కోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దుర్మార్గం అన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరారు. .

